శ్రీ వరబ్రహ్మేంద్ర దేవాలయ వాస్తు

క్ర.సం.	వరుస వరుసలు/ కొలతలు	మానసూత్రము అంగుళము లెక్క	కొలతల ప్రకారం అడుగులు - అంగుళాలు		ధన	ఋణము
1	3.0	0-4 1/8"	8'-3"	2'-0¾	12-0	7-0
2	9.0	1'-0 3/8"	24'-9"	6'-2¼	12-0	1-0
3	13-00	1'-5 7/8"	35'-9"	8'-11¼	8-0	7-0
4	17-00	1'-11 3/8"	46'-9"	11'-8¼"	4-0	3-0
5	21-00	2'-4 7/8"	57'-9"	14'-5¼"	12-0	9-0
6	27-00	3'-1 1/8"	74'-3"	18'-6¾"	12-0	3-0
7	37-00	4'-2 7/8"	101'-9"	25'-5 5/8	8-0	3-0
8	55-00	6'-3 5/8"	151'-3"	37'-9¾	8-0	5-0
9	73-00	8'-4 3/8" / 2'-1¾"	200'-9"	50'-2 1/8	8-0	7-0
10	85-00	9'-8 7/8 / 2'-5 1/8	233'-9"	58'-5 7/8	8-0	5-0
11	93-00	10'-7 7/8" / 2'-8"	255'-9"	63'-11 3/8	12-0	7-0
12	99-00	11'-4 1/8" / 2'-10"	272'-3"	68'-0¾"	12-0	1-0
13	107-00	12'-3 1/8 / 3'-0¾"	294'-3"		4-0	3-0
14	111-00	12'-8 5/8" / 3'-2 1/8	305'-3"		12-0	9-0
15	127-00	14'-6 5/8" / 3'-7 5/8	349'-3"		8-0	3-0
16	129-00	14'-9 3/8 / 3'-8 3/8	354'-9"		12-0	1-0

గణిత సిద్ధాంత - శ్రీ జనార్ధన శర్మ [illegible]

వారము		నక్షత్రము	ఆయము		అంశ		ఫలము
6-0	శుక్రవారం	24-శతభిషం	1-0	ధ్వజ	3-0	శక్తి	ఉత్తమము
4-0	బుధవారం	13-0 హస్త	3-0	సింహ	9-0	ప్రేష్య	మధ్యమము
5-0	గురువారం	23-0 ధనిష్ఠ	7-0	గజ	7-0	[illegible]	"
6-0	శుక్రవారం	1-0 అశ్విని	3-0	సింహ	5-0	నృప	"
7-0	శనివారం	6-0 ఆర్ద్ర	7-0	గజ	3-0	శక్తి	"
5-0	గురువారం	27-రేవతి	1-0	ధ్వజ	9-0	ప్రేష్య	"
4-0	బుధవారం	26-ఉత్తరాభాద్ర	7-0	గజ	4-0	ధన	"
5-0	గురువారం	8-0 పుష్యమి	5-0	వృష	4-0	ధన	"
6-0	శుక్రవారం	17-0 అనూరాధ	3-0	సింహ	4-0	ధన	"
2-0	సోమవారం	5-0 మృగశిర	7-0	గజ	7-0	[illegible]	"
4-0	బుధవారం	15-0 స్వాతి	7-0	గజ	3-0	[illegible]	"
2-0	సోమవారం	09-0 ఆశ్లేష	1-0	ధ్వజ	9-0	ప్రేష్య	"
4-0	బుధవారం	19-0 మూల	1-0	ధ్వజ	5-0	నృప	"
5-0	గురువారం	24-0 శతభిషం	5-0	వృష	3-0	శక్తి	"
2-0	సోమవారం	17-0 అనూరాధ	5-0	వృష	4-0	ధన	"
6-0	శుక్రవారం	6-0 ఆర్ద్ర	3-0	సింహ	3-0	శక్తి	"

శ్రీ వీరబ్రహ్మేంద్ర దేవాలయ వాస్తు గణిత | సింధువు - ఇడమకంటి జనార్దన్ ఆచార్య - భీమారం

స.క్రం.	పదం మానాంగుళాల కొలతలు	మానాంగుళ అడుగుల - అంగుళాలు	అంకశాస్త్ర సమానమైన అడుగుల - అంగుళాలు	ధనం	ఋణం	వారము	నక్షత్రము	ఆయము	అంశ	యోగము
(17)	149-00	17-0 1/8/4.3¼"	409-9"	4-0	1-0	4-0 బుధవారం	4-0 రోహిణి	7-0 గజ	2-0 భుక్తి	సిద్ధయోగం
(18)	153-00	17-6 3/8"/4.4 5/8	420-9"	12-0	7-0	5-0 గురువారం	9-0 ఆశ్లేష	3-0 సింహ	9-0 క్షిప్ర	"
(19)	157-00	17-11 7/8/4.6"	431-9"	8-0	3-0	6-0 శుక్రవారం	14-0 చిత్త	7-0 గజ	7-0 విభూతి	"
(20)	163-00	18-8 1/8/4.8"	448-3"	8-0	7-0	4-0 బుధవారం	8-0 పుష్యమి	1-0 ధ్వజ	4-0 ధన	"
(21)	167-00	19-1 5/8/4.9 3/8	459-3"	4-0	3-0	5-0 గురువారం	13-0 హస్త	5-0 వృష	2-0 భుక్తి	"
(22)	171-00	19-7 1/8"/4.10 3/4	470-3"	12-0	9-0	6-0 శుక్రవారం	18-0 జ్యేష్ఠ	1-0 ధ్వజ	9-0 క్షిప్ర	"
(23)	175-00	20-0 5/8"/5.0 1/8	481-3"	8-0	5-0	7-0 శనివారం	23-0 ధనిష్ఠ	5-0 వృష	7-0 విభూతి	"
(24)	183-00	20-11 5/8/5.2 7/8	503-3"	12-0	7-0	2-0 సోమవారం	6-0 ఆర్ద్ర	5-0 వృష	3-0 శక్తి	"
(25)	189-00	21-7 7/8"/5.5"	519-9"	12-0	1-0	7-0 శనివారం	27-రేవతి	7-0 గజ	9-0 క్షిప్ర	"
(26)	197-00	22-6 7/8/5.7¾	541-75"	4-0	3-0	2-0 సోమవారం	10-మఖ.	7-0 గజ	5-0 నృప	"
(27)	217-00	24-10 3/8/6.2 5/8	596-9"	8-0	3-0	7- శనివారం	8 పుష్యమి	3-0 సింహ	4-0 ధన	"
(28)	219-00	25-1 1/8/6.3¼"	602-3"	12-0	1-0	4-0 బుధవారం	24-శతభిషం	1-0 ధ్వజ	3-0 శక్తి	"
(29)	225-00	25-9 3/8/6.5 3/8	618-9"	12-0	5-0	2-0 సోమవారం	18-0 జ్యేష్ఠ	3-0 సింహ	9-0 క్షిప్ర	"
(30)	239-00	27-4 5/8/6.10 1/8	657-3"	4-0	1-0	2-0 సోమవారం	22-శ్రవణం	5-0 వృష	2-0 భుక్తి	అమృతయోగం
(31)	247-00	28-3 5/8"/7.0 7/8	679-3"	8-0	3-0	4-0 బుధవారం	5-మృగశిర	5-0 వృష	7-0 విభూతి	సిద్ధ
(32)	253-00	28-11 7/8/7.3"	695-9"	8-0	7-0	2-0 సోమవారం	26-ఉత్తరాభాద్ర	7-0 గజ	4-0 ధన	"

శ్రీ శారద ప్రమాణం ప్రకారం దేవాలయ వాస్తు						గణేశ సంపుటి - ఇలమకుంట జనార్దనాచార్యులు				
వ.సం	పదం (ముఖ) చగానాంగుళ/కుర్యాలు	దేవాలయ సమకర్రలు అడుగులు - అంగుళం	ఆర్ష ప్రమాణ సమకర్రలు అడుగుల పర్య	ధనం	ఋణం	వారము	నక్షత్రము	ఆయము	అంశ	యోగము
33	255-00	29'-2 5/8"/7.3 5/8"	701'-3"	12-0	5-0	6-0 శుక్రవారం	15- స్వాతి.	5-0 వృష	3-0 శక్తి	సిద్ధయోగం
34	261-00	29'-10 7/8"/7.5 3/4	717'-9"	12-0	9-0	4-0 బుధవారం.	9- ఆశ్లేష	7-0 గజ	9-0 క్షేత్ర	,,
35	265-00	30'-4 3/8"/7.7 1/8	728'-9"	8-0	5-0	5-0 గురువారం	14- చిత్త.	3-0 సింహ	7-0 నిర్భేద	,,
36	269-00	30'-9 7/8"/7.8 1/2	739'-9"	4-0	1-0	6-0 శుక్రవారం	19- మూల	7-0 గజ	5-0 నృప	,,
37	273-00	31'-3 3/8"/7.9 7/8	750'-9"	12-0	7-0	7-0 శనివారం	24- శతభిషం.	3-0 సింహ	3-0 శక్తి	,,
38	279-00	31'-11 5/8"/7.11 7/8	767'-3"	12-0	1-0	5-0 గురువారం	18- జ్యేష్ఠ	5-0 వృష	9-0 క్షేత్ర	,,
39	283-00	32'-5 1/8"/8.1 1/4"	778'-3"	8-00	7-0	6-0 శుక్రవారం	23- ధనిష్ఠ	1-0 ధ్వజ	7-0 నిర్భేద	,,
40	287-00	32'-10 5/8"/8.2 5/8	789'-3"	4-0	3-0	7-0 శనివారం	1- అశ్విని	5-0 వృష	5-0 నృప	,,
41	289-00	33'-1 3/8"/8.3 3/8"	794'-3"	8-0	1-0	4-0 బుధవారం	17- అనూరాధ	3-0 సింహ	4-0 ధన	,,
42	297-00	34'-0 3/8"/8.6 5/8"	816'-9"	12-0	3-0	6-0 శుక్రవారం	27- రోహిణి.	3-0 సింహ	9-0 క్షేత్ర	,,
43	307-00	35'-2 1/8"/8.9 1/2"	844'-3"	8-0	3-0	5-0 గురువారం	26- ఉత్తరాభాద్ర	1-0 ధ్వజ	4-0 ధన	,,
44	309-00	35'-4 7/8"/8.10 3/8"	849'-9"	12-0	1-0	2-0 సోమవారం	15- స్వాతి.	7-0 గజ	3-0 శక్తి	,,
45	315-00	36'-1 1/8"/9.0 3/8	866'-3"	12-0	5-0	7-0 శనివారం	9- ఆశ్లేష	1-0 ధ్వజ	9-0 క్షేత్ర	,,
46	337-00	38'-7 3/8"/9.7 3/8"	926'-9"	8-0	3-0	2-0 సోమవారం	23- ధనిష్ఠ	3-0 సింహ	7-0 నిర్భేద	,,
47	343-00	39'-3 5/8"/9.9 7/8	943'-3"	8-0	7-0	7-0 శనివారం	17- అనూరాధ	5-0 వృష	4-0 ధన	,,
48	345-00	39'-6 3/8"/9.10 5/8	948'-9"	12-0	5-0	4-0 బుధవారం	6- ఆర్ద్ర	3-0 సింహ	3-0 శక్తి	,,
49	347-00	39'-9 1/8" / 9.11 1/4	954'-3"	4-0 [illegible]	3-0	1-0 ఆదివారం	22- శ్రవణం	1-0 ధ్వజ	2-0 భుక్తి	,,

శ్రీ వీరబ్రహ్మేంద్ర దేవాలయ

క్ర.సం.	(వి.వ) వైశాల్యం కొలతలు	దీర్ఘాంగుళాలు సమానమైన అడుగులు అంగుళాలు - గజములు	యుగ్మ చుట్టుకొలత అడుగులు - అంగుళాలు		ధనం	ఋణం
50	351-00	40-2 5/8"/10.0 5/8"	965-3"		12-00	9-0
51	359-00	41-1 5/8"/10.3 3/8	987-3"		4-00	1-0
52	363-00	41-7 1/8"/10.4 3/4	998-3"		12-00	7-0
53	373-00	42-8 7/8"/10.8 1/4	1025-3"		8-00	7-00
54	377-00	43-2 3/8"/10.9 5/8	1036-9"		4-00	3-0
55	379-00	43-5 1/8"/10.10 1/4	1042-3"		8-00	1-0
56	399-00	45-8 5/8"/11.5 5/8	1097-3"		12-00	1-0
57	405-00	46-4 7/8"/11.7 1/4	1113-9"		12-0	5-0
58	409-00	46-10 3/8"/11.8 3/4	1124-3"		8-0	1-0
59	433-00	49-7 3/8"/12.4 5/8	1190-3"		8-0	7-0
60	437-00	50-0 7/8"/12.6 1/4	1201-9"		4-0	3-0
61	441-00	50-6 3/8"/12.7 5/8	1212-9"		12-0	9-0
62	449-00	51-5 3/8"/12.10 3/8	1234-9"		4-0	1-0
63	463-00	53-0 5/8"/13.3 3/8	1273-3"		8-0	7-0
64	469-00	53-8 7/8"/13.5 5/8	1289-9		8-0	1-0
65	471-00	53-11 5/8"/13.5 5/8	1295-3"		12-0	9-0
66	477-00	54-7 7/8"/13.8	1311-9"		12-0	3-0

వాస్తుగణిత సంపుటం - శ్రీ జనార్దనాచార్య ఆచారి

వారము		నక్షత్రము	ఆయము		అంశ		యోగం
2-0	సోమవారం	27- రేవతి.	5-0	వృష	9-0	ప్రేష్య	సిద్ధయోగం
4-0	బుధవారం	10- మఖ.	5-0	వృష	5-0	నృప	"
5-0	గురువారం	15- స్వాతి.	1-0	ధ్వజ	3-0	శక్తి	"
4-0	బుధవారం	14- చిత్త	7-0	గజ	7-0	నిర్భీతి	"
5-0	గురువారం	19- మూల	3-0	సింహ	5-0	నృప	"
2-0	సోమవారం	8- పుష్యమి	1-0	ధ్వజ	4-0	ధన	"
7-0	శనివారం	6- ఆర్ద్ర	5-0	వృష	3-0	శక్తి	"
5-0	గురువారం	27- రేవతి.	7-0	గజ	9-0	ప్రేష్య	"
6-0	శుక్రవారం	5- మృగశిర.	3-0	సింహ	7-0	నిర్భీతి	"
5-0	గురువారం	8- పుష్యమి	3-0	సింహ	4-0	ధన	"
6-0	శుక్రవారం	13- హస్త	7-0	గజ	2-0	భుక్తి	"
7-0	శనివారం	18- జ్యేష్ఠ	3-0	సింహ	9-0	ప్రేష్య	"
2-0	సోమవారం	1- అశ్విని	3-0	సింహ	5-0	నృప	"
2-0	సోమవారం	5- మృగశిర	5-0	వృష	7-0	నిర్భీతి	"
7-0	శనివారం	26- ఉత్తరాభాద్ర	7-0	గజ	4-0	ధన	"
4-0	బుధవారం	15- స్వాతి.	5-0	వృష	3-0	శక్తి	"
2-0	సోమవారం	9- ఆశ్లేష	7-0	గజ	9-0	ప్రేష్య	"

శ్రీ [illegible] దేవాలయ

వాస్తుగణిత సంపుటి — [illegible] జనార్దన శర్మ

క్ర.సం.	[illegible]	[illegible]	[illegible]	ధనం	ఋణం	వారము	నక్షత్రము	ఆయము	అంశ	మొగము
67	489-00	56-0 3/8 | 14.0	1344-9"	12-00	1-0	5-0 గురువారం	24- శతభిషం	3-0 సింహ	3-0	
68	499-00	57-2 1/8 | 14.3	1372-9"	8-0	1-0	4-0 బుధవారం	23- ధనిష్ఠ	1-0 ధ్వజ	7-0	
69	505-00	57-10 3/8 | 14.5	1388-9"	8-0	5-0	2-0 సోమవారం	17- అనూరాధ.	3-0 సింహ	4-0	
70	507-00	58-1 1/8 | 14.6	1394-3"	12-00	8-0	6-0 శుక్రవారం.	6- ఆర్ద్ర	1-0 ధ్వజ	3-0	
71	525-00	60-1 7/8 | 15.0	1443-9"	12-0	5-0	7-0 శనివారం	15- స్వాతి.	7-0 గజ	3-0	
72	527-00	60-4 5/8 | 15.1	1449-3"	4-0	3-0	4-0 బుధవారం.	4- రోహిణి.	5-0 వృష	2-0	
73	531-00	60-10 1/8 | 15.2	1460-3"	12-0	9-0	5-0 గురువారం	9- ఆశ్లేష	1-0 ధ్వజ	9-0	
74	535-00	61-3 5/8 | 15.3	1471-3"	8-0	5-0	6-0 శుక్రవారం.	14- చిత్త.	5-0 వృష	7-0	
75	539-00	61-9 1/8 | 15.5	1482-3"	4-0	1-0	7-0 శనివారం	19- మూల	1-0 ధ్వజ	5-0	
76	549-00	62-10 7/8 | 15.8	1509-9"	12-0	1-0	6-0 శుక్రవారం	18- జ్యేష్ఠ	7-0 గజ	9-0	
77	553-0	63-4 3/8 | 15.10	1520-9"	8-0	7-0	7-0 శనివారం	23- ధనిష్ఠ	3-0 సింహ	7-0	
78	559-0	64-0 5/8 | 16.0	1537-3"	8-0	1-0	5-0 గురువారం	17- అనూరాధ.	5-0 వృష	4-0	
79	561-0	64-3 3/8 | 16.0	1542-9"	12-0	9-0	2-0 సోమవారం	6- ఆర్ద్ర	3-0 సింహ	3-0	
80	567-0	64-11 5/8 | 16.2	1559-3"	12-0	3-0	7-0 శనివారం.	27- రేవతి.	5-0 వృష	9-0	
81	577-0	66-1 3/8 | 16.6	1586-9	8-0	3-0	6-0 శుక్రవారం	26- ఉత్తరాభాద్ర	3-0 సింహ	4-0	
82	589-0	67-5 7/8 | 16.10	1619-9	8-0	1-0	2-0 సోమవారం	14- చిత్త	7-0 గజ	7-0	
83	595-0	68-2 1/8 | 17.0	1636-3	8-0	5-0	7-0 శనివారం	8- పుష్యమి	1-0 ధ్వజ	4-0	

				ధనము	ఋణము	వారము	నక్షత్రము	(యోని) ఆయము	అంశ	వైరాశ
(84)	597-00	68-4 7/8 / 17.1¼	1641-9	12-0	3-00	4-0 బుధవారం	24- శతభిషం	7-0 గజ	3-0	
(85)	603-00	69-1 1/8 / 17.3¾	1658-3	12-0	7-0	2-0 సోమవారం	18- జ్యేష్ఠ	1-0 ధ్వజ	9-0	
(86)	617-00	70-8 3/8 / 17.8⅛	1696-9	4-0	3-0	2-0 సోమవారం	22- శ్రవణం	3-0 సింహ	2-0	
(87)	625-00	71-7 3/8 / 17.10⅞	1718-9	8-0	5-0	4-0 బుధవారం	5- మృగశిర	3-0 సింహ	7-0	
(88)	633-00	72-6 3/8 / 18.1⅝	1740-9	12-0	7-0	6-0 శుక్రవారం	15- స్వాతి	3-0 సింహ	3-0	
(89)	639-00	73-2 5/8 / 18.3⅝	1767-3	12-0	1-0	4-0 బుధవారం	9- ఆశ్లేష	5-0 వృష	9-0	
(90)	647-00	74-1 5/8 / 18.6⅜	1779-3	4-0	3-0	6-0 శుక్రవారం	19- మూల	5-0 వృష	5-0	
(91)	651-00	74-7 1/8 / 18.7¾	1790-3	12-0	9-0	7-0 శనివారం	24- శతభిషం	1-0 ధ్వజ	3-0	
(92)	657-00	75-3 3/8 / 18.9⅜	1806-9	12-0	3-0	5-0 గురువారం	18- జ్యేష్ఠ	3-0 సింహ	9-0	
(93)	667-00	76-5 1/8 / 19.1¼	1834-3	8-0	3-0	4-0 బుధవారం	17- అనూరాధ	1-0 ధ్వజ	4-0	
(94)	675-00	77-4 1/8 / 19.4	1856-3	12-00	5-0	6-0 శుక్రవారం	27- రేవతి	1-0 ధ్వజ	9-0	
(95)	679-00	77-9 5/8 / 19.5⅜	1867-3	8-00	1-0	7-0 శనివారం	5- మృగశిర	5-0 వృష	7-0	
(96)	685-00	78-5 7/8 / 19.7½	1883-9	8-00	5-0	5-0 గురువారం	26- ఉత్తరాభాద్ర	7-0 గజ	4-0	
(97)	687-00	78-8 5/8 / 19.8¼	1889-3	12-00	3-0	2-0 సోమవారం	15- స్వాతి	5-0 వృష	3-0	
(98)	715-00	81-11 1/8 / 20.5¾	1966-3	8-00	5-00	2-0 సోమవారం	23- ధనిష్ఠ	1-0 ధ్వజ	7-0	
(99)	723-00	82-10 1/8 / 20.8½	1988-3	12-00	7-00	4-0 బుధవారం	6- ఆర్ద్ర	1-0 ధ్వజ	3-0	
(100)	729-00	83-6 3/8 / 20.10⅜	2004-9	12-00	1-0	2-0 సోమవారం	27- రేవతి	3-0 సింహ	9-0	

					ఘనం	ఋణం	వారము	నక్షత్రము	ఆయువు	అంశ	యోగం
101,	737-00	84-5 3/8	21-1 3/8	2026-9'	4-0	3-0	4-0 బుధవారం	10- మఖ.	3-0 సింహ	5-0	
102,	741-00	84-10 7/8	21-2 3/4	2037-9'	12-00	9-0	5-0 గురువారం	15- స్వాతి.	7-0 గజ	3-0	
103,	757-00	86-8 7/8	21-8 1/8	2081-9'	8-00	3-0	2-0 సోమవారం	8- పుష్యమి	7-0 గజ	4-0	
104,	759-00	86-11 5/7	21-8 7/8	2087-3'	12-00	1-0	6-0 శుక్రవారం	24- శతభిషం	5-0 వృష	3-0	
105,	777-00	89-0 3/8	22-3 1/8	2136-9'	12-0	3-0	7-0 శనివారం	6- ఆర్ద్ర	3-0 సింహ	3-0	
106	779-00	89-3 1/8	22-3 3/4	2142-3'	4-0	1-0	4-0 బుధవారం	22- శ్రవణం	1-0 శ్వాన	2-0	
107,	783-00	89-8 5/8	22-5 1/8	2153-3'	12-0	7-0	5-0 గురువారం	27- రేవతి.	5-0 వృష	9-0	
108,	787-00	90-2 1/8	22-6 1/2	2164-3'	8-0	3-0	6-0 శుక్రవారం	5- మృగశిర	1-0 శ్వాన	7-0	
109,	793-00	90-10 3/8	22-8 5/8	2180-9'	8-0	7-0	4-0 బుధవారం	26- ఉత్తరాభాద్ర	3-0 సింహ	4-0	
110,	813-00	93-1 7/8	23-3 1/2	2235-9'	12-0	7-0	2-0 సోమవారం	24- శతభిషం	7-0 గజ	3-0	
111,	819-00	93-10 1/8	23-5 1/2	2252-3'	12-0	1-0	7-0 శనివారం	18- జ్యేష్ఠ	1-0 శ్వాన	9-0	
112,	827-00	94-9 1/8	23-8 3/8	2274-3'	4-0	3-0	2-0 సోమవారం	1- అశ్వని	1-0 శ్వాన	5-0	
113,	829-00	94-11 7/8	23-[illegible]"	2279-9'	8-0	1-0	6-0 శుక్రవారం	17- అనూరాధ.	7-0 గజ	4-0	
114,	847-00	97-0 5/8	24-3 1/8"	2329-3'	8-0	3-0	7-0 శనివారం	26- ఉత్తరాభాద్ర	5-0 వృష	4-0	
115,	849-00	97-3 3/8	24-3 7/8	2234-9'	12-0	1-0	4-0 బుధవారం	15- స్వాతి.	3-0 సింహ	3-0	
116,	855-00	97-11 5/8	24-8 7/8	2351-3'	12-0	5-0	2-0 సోమవారం	9- ఆశ్లేష	5-0 వృష	9-0	
117,	867-00	99-4 1/8	24-10"	2384-3'	12-0	3-0	5-0 గురువారం	24- శతభిషం	1-0 శ్వాన	3-0	

శ్రీ వీరబ్రహ్మేంద్ర దేవాలయం

					ధనం	ఋణం		వారము	నక్షత్రము	ఆయము	అంశ	యోగం
118.	869-00	99-6 7/8'	24'10.6/8	2389-9'	4-00	1-00	2-0	సోమవారం	13- హస్త	7-0 గజ	2-0	
119.	877-00	100-5 1/2'	25.1/8	2411-9'	8-00	3-00	4-0	బుధవారం	23- ధనిష్ఠ	7-0 గజ	7-0	
120.	883-00	101-2 1/8'	25.3 1/2	2428-3'	8-00	7-0	2-0	సోమవారం	17- అనూరాధ	1-0 ధ్వజ	4-0	సిద్ధయోగం
121.	885-00	101-4 7/8	25.4 3/8	2433-9'	12-0	5-0	5-0	గురువారం	6- ఆర్ద్ర	7-0 గజ	3-0	"
122.	903-00	103-5 5/8'	25.10 7/8	2483-3'	12-0	7-0	7-0	శనివారం	15- స్వాతి	5- వృష	3-0	"
123.	909-0 [redacted]-0	104-1 7/8'	26.0 1/2	2499-9'	12-0	1-0	5-0	గురువారం	9- ఆశ్లేష	7-0 గజ	9-0	"
124.	913-00	104-7 3/8'	26.1 7/8	2510-9'	8-0	7-0	6-0	శుక్రవారం	14- చిత్త	3-0 సింహ	5-0	"
125.	919-00	105-3 5/8	26.3 7/8	2527-3'	8-0	1-0	4-0	బుధవారం	8- పుష్యమి	7-0 గజ	4-0	"
126.	927-	106-2 5/8	26.6 5/8	2549-3'	12-0	3-0	6-0	శుక్రవారం	18- జ్యేష్ఠ	5-0 వృష	9-0	"
127.	937-	107-4 3/8	26.10 1/8	2576-9'	8-0	3-0	5-0	గురువారం	17- అనూరాధ	3-0 సింహ	4-0	"
128	1009"	115-7 3/8	28.10 7/8	2774-9"	8-0	[illegible]	2-0	సోమవారం	21- ఉత్తరాషాఢ	1-0 ధ్వజ	4-0	"
129	1107	126'-10 1/8	31.8 1/2	3044-3"	12-0	3-0	2-0	సోమవారం	27- రేవతి	3-0 సింహ	9-0	"
130	1157	132'-6 7/8	33.1 3/4	3181-9"	4-0	3-0	4-0	బుధవారం	22-0 శ్రవణం	5-0 వృషభ	8-0	"
131	1161	133'-0 3/8"	33.3 3/8	3192-9"	12-0	9-0	5-0	గురువారం	27-0 రేవతి	1-0 ధ్వజ	9-0	"
132	1259	144'-3 1/2"	36.0 3/4	3642-3"	4-0	1-0	5-0	గురువారం	1-0 అశ్విని	3-0 సింహ	5-0	అమృత
133	1387	158'-11 1/2"	39.8 3/4	3814-3"	8-0	3-0	2-0	సోమవారం	26-0 ఉత్తరాభాద్ర	3-0 సింహ	4-0	సిద్ధ
134	1479	169'-5 5/8"	42.4 3/8	4067-3"	12-0	1-0	4-0	బుధవారం	6-0 ఆర్ద్ర	6-0 ఖర	3-0	"

					ఘటి	విఘటి		వారము	నక్షత్రము		కరణము		అంశ	విశేషం
135	1485	170'-1 7/8"	4083'-9"		12-0	5-0	2-0	సోమవారం	27-0	రేవతి	5-0	వృషభ	9-0	అంశ సోమగ
136	1543	176'-9 5/8"	4243'-3"		8-0	7-0	6-0	శుక్రవారం	5-0	మృగశిర	7-0	గజ	7-0	"
137	1549	117'-5 7/8"	4259'-9"		8-0	1-0	4-0	బుధవారం	26-0	ఉ.భా	5-0	వృషభ	4-0	"
138	1637	187'-6 7/8"	4501'-9"		4-0	3-0	5-0	గురువారం	1-0	అశ్విని	5-0	వృషభ	5-0	అమృత
139	1639	187'-9 5/8"	4507'-3"		8-0	1-0	2-0	సోమవారం	17-0	అనూరాధ	7-0	గజ	4-0	సిద్ధయోగం
140	1765	202'-2 7/8"	4853'-9"		8-0	5-0	2-0	సోమవారం	26-0	ఉ.భా	5-0	వృషభ	4-0	"
141	1857	212'-9 3/8"	5106'-9"		12-0	3-0	4-0	బుధవారం	6-0	ఆర్ద్ర	7-0	[illegible]	3-0	"
142	1907	218'-6 1/8"	5244'-3"		4-0	3-0	6-0	శుక్రవారం	1-0	అశ్విని	3-0	సింహ	5-0	"
143	1917	219'-7 7/8"	5271'-9"		12-0	3-0	5-0	గురువారం	27-0	రేవతి	5-0	వృషభ	9-0	"
144	1927	220'-9 5/8"	5299'-3"		8-0	3-0	4-0	బుధవారం	26-0	ఉ.భా	7-0	గజ	4-0	"
145	2017	231'-1 3/8"	5546'-9"		8-0	3-0	2-0	సోమవారం	17-0	అనూరాధ	7-0	గజ	4-0	"

8 పరమాణువులు - 1 రథ రేణువు
8 రథ రేణువులు - 1 వాలాగ్రము
8 వాలాగ్రములు - 1 లిక్ష (లీక్ష)
8 లిక్షలు - 1 యూక
8 యూకలు - 1 యవ
8 యవలు - 1 మానాంగుళము / దేవాంగుళం
6 మానాంగుళాలు / దేవాంగుళాలు - 1 తాళము
2 తాళములు - 1 వితస్తి
2. వితస్తులు (లేదా) 24 దేవాంగుళాలు - 1 కిష్కు (హస్తగజము) / హస్తము
4 కిష్కులు - 1 దండం
8 దండాలు (లేదా) 32 కిష్కువులు - 1 రజ్జువు (లేదా) ...

× 1. తస్కర
2. భుక్తి
3. శక్తి
4. ధనద
5. నృప
× 6. క్లీబ
7. [illegible]
× 8. దారిద్ర్య
9. ప్రేష్య

(1) × 8 ÷ 12 - ధనం (ఆదాయం)
(2) × 9 ÷ 10 - వ్యయం
(3) × 3 ÷ 8 - ఆయం
(4) × 9 ÷ 7 - వారం (తిథి)
(5) × 4 ÷ 9 - అంశ
× 9 ÷ 120 - ఆయుష్షు
(4) × 8 ÷ 27 అనం (నక్షత్రం)

కర్త నక్షత్రం, వాస్తు నక్షత్రం, స్వామి నక్షత్రం, గ్రామ నక్షత్రం వల్ల సంకోచ్చితను

షడ్వర్గ అనగా - ధనం, ఋణం, వారం, నక్షత్రం, ఆయం, అంశ

Nise OMEZ OMEZ-D SR LEON Gutfeel Hydroheal AM

రోగం కనుగొను విధానం

వారం	ఆరోగ్యం	మారకం	నాశం	ఆరోగ్యం	నిక్షిప్తం
ఆది	విశాఖ	అనూరాధ	జ్యేష్ఠ	మూల	
సోమ	పూ.షా.	ఉత్తరాషాఢ	అభిజిత్	శ్రవణం	
మంగళ	ధనిష్ఠ	శత	పూ.భా	ఉ.భా	
బుధ	రేవతి	అశ్విని	భరణి	కృత్తిక	
గురు	రోహిణి	మృగ	ఆర్ద్ర	పునర్వ	
శుక్ర	పుష్యమి	ఆశ్లేష	మఖ	పుబ్బ	
శని	ఉత్తర	హస్త	చిత్త	స్వాతి.	

ఆపాదిత గణనం — ఆమె జన్మనక్షత్రం - జన్మ (నామ నక్షత్రం) గ్రామం నక్షత్రం, స్వ నక్షత్రం.
ఈ మూడింటికి తారబలం చూడవలెను.

దేవత నక్షత్రములు

స్వయంభూ లింగానికి — ఆర్ద్ర
స్థాపిత లింగానికి — పుష్యమి
అర్ష లింగానికి — స్వాతి
అసుర లింగానికి — ఉత్తర
మానుష లింగానికి — అనూరాధ

గణపతి — శతభిషం
సుబ్రహ్మణ్య/కుమార - కృత్తిక
స్కంద/షణ్ముఖ - విశాఖ
శివుడు — ఆర్ద్ర
బ్రహ్మ — రోహిణి
కృష్ణుడు — రోహిణి
విష్ణు — శ్రవణం
శ్రీరామచంద్రుడు - పునర్వసు
శని — భరణి
భగవతి/పార్వతి - పూర్వాషాఢ
కాళి — కృత్తిక
దుర్గ/సరస్వతి - స్వాతి
లక్ష్మి — ఉత్తర
భూదేవి - విశాఖ

వేంకటేశ్వరుడు — శ్రవణ
క్షేత్రపాలుడు — మృగశిర
చంద్రుడు — రోహిణి
ఆదిత్యుడు — కృత్తిక
వీరభద్ర — భరణి
శాస్త — ఉత్తర
గరుడ/[illegible] — స్వాతి
హనుమంతుడు — పూర్వాభాద్ర/స్వా[illegible]
వామన — శ్రవణ
మత్స్య — రేవతి
కూర్మ — కృత్తిక
వరాహ — మూల
నరసింహ — స్వాతి
పరశురామ — మృగ

త్రిపుర - మూల
జన్మ - హస్త
బలరాము - ఆర్ద్ర
కల్కి - ఉత్తర
వామన - పుష్యమి


దుర్గ		సూర్య
	కాళి	
		భూమి


కాళి పరివారం


1. ఆనంద
2. భుక్తి
3. శక్తి
4. ధన
5. వృద్ధ
6. స్త్రీ
7. నిర్భయ
8. దారిద్ర్యం
9. త్రిశక్తి

షడ్వర్గ

ధనం
ఋణం
దారం
సంతానం
ఆయుర్ం
ఆరో.







			ప్రాణ			
			మూల			
			దైవిక			
			బ్రహ్మ దైవిక	మానవ దైవ.		
			దైవిక			
			సాత్విక			
			బ్రాహ్మ			

మానోపకరణమ్
(శిల్పశాస్త్రంలోని కొలతలు)

మానం అంటే కొలత అని అర్థం. వాస్తు శాస్త్ర రీత్యా నిర్మించబడే నిర్మాణాలకు కొలతలు చాలా అవసరం. కళ్లకు కనిపించే ప్రపంచ మంతా పాంచభౌతికం. దృగ్గోచరమయ్యే ఏ వస్తువైనా నియమితమైన కొలతలుంటేనే అందంగా ఉంటుంది. మరొక నమూనా చేయడానికి అణువుగా ఉంటుంది. సులువౌతుంది కూడా. కొలతలు, వాటికున్న గణితాలు అన్ని శాస్త్రాలకు వెన్నెముక లాంటిది. కొలతలు లేని ప్రపంచం మనం ఊహించలేం. కాలాన్ని కొలుస్తున్నాము, వస్తువులన్నీ కొలుస్తున్నాము దేన్నయినా కొలుస్తాం. వాస్తు శాస్త్రంలో శాస్త్రకారులు వారి దేశ, కాల, ఆచారాల్ననుసరించి అనేక రకాల కొలతలు చెప్పారు. వాటి గురించి మయమతాది గ్రంథాల్లో ఈ క్రింది విధంగా తెలుపబడింది.


శ్లో॥ సర్వేషా మపి వాస్తూనాం మానేనేవ వినిశ్చయః
తస్మాత్ మానోపకరణం వక్ష్యే సంక్షేపతః క్రమాత్
పరమాణు క్రమాద్వృద్ధం మానాంగులమితి స్మృతం
పరమాణు రితి ప్రోక్తం యోగీనాం దృష్టిగోచరమ్
(మయమతం)


వాస్తు శాస్త్రంలో వివిధ స్థలాలు, భూములు, గృహ, గోపుర, ప్రాకార, మండపాలు, వివిధ వస్తువులు శిల్ప శాస్త్ర నిర్ణయ ప్రకారం రూపొందించ డానికి కావలసిన కొలతలను 'మానం' అంటారు. ఈ మానం పరమాణువు నుండి పెరగడం వల్ల మానాంగుళం అవుతుంది. పరమాణు వంటే యోగులకు జ్ఞాన దృష్టిలో మాత్రమే కనిపించే సూక్ష్మ రూపం. ఆపరమాణువులు

8 పరమాణువులు	1 రథ రేణువు
8 రథ రేణువులు	1 (బా) వాలాగ్రము
8 వాలాగ్రములు	1 లిక్ష
8 లిక్షలు	1 యూక
8 యూకలు	1 యవ
8 యవలు	1 మానాంగుళము

ఈ మానాంగుళమునే దేవాంగుళము అని కూడా అందురు.

మానాంగుళం : 8 వడ్ల గింజలను నిలువుగా ప్రక్క ప్రక్కనే పెట్టి కొలిస్తే ఎంత పొడవు ఉంటుందో అంత పొడవును ఒక అంగుళం అని లెక్క పెట్టబడింది.





మానాంగుళము నుండి వచ్చిన వివిధ మానములు :

6 మానాంగుళములు	1 తాళము
2 తాళములు	1 వితస్తి

2 వితస్తిలు లేక 24 దేవాంగుళములు ఒక కిష్కు శిల్ప గజము లేక హస్తము.

కిష్కు శిల్ప గజమును, 'మూర', 'హస్తము' అని కూడా పిలుస్తారు. ఒక మూరకు 24 అంగుళాల పొడవని కాలానుక్రమంగా చెప్పబడింది. కాని కొన్ని కారణముల వలన ప్రత్యేకమైన మూర బద్దలు కూడా చెప్పబడింది. అవి


25 అం॥ ప్రమాణము గలది, ప్రాజాపత్య శిల్ప గజమని
26 అం॥ ప్రమాణము గలది, ధనుర్ముష్ఠి శిల్ప గజమని
27 అం॥ ప్రమాణము గలది, ధనుర్గ్రహ శిల్ప గజమని
28 అం॥ ప్రమాణము గలది, ప్రాచ్య శిల్ప గజమని
29 అం॥ ప్రమాణము గలది, వైదేహ శిల్ప గజమని
30 అం॥ ప్రమాణము గలది, వైపుల్య శిల్ప గజమని
31 అం॥ ప్రమాణము గలది, ప్రకీర్ణ శిల్ప గజమని
అందురు.

ఇల్లు, భవనము, రాజమందిరము, దేవాలయం మొదలైన కట్టడాల్ని కిష్కు శిల్ప గజము, ప్రాజాపత్య శిల్ప గజం ప్రమాణముతోను, బండి, మంచం మొదలైన వాటిని కిష్కు శిల్పగజంతోను, ఇంటి స్థలములను ధనుర్ముష్ఠి శిల్ప గజముతోను, గ్రామం, నగరం, పట్టణం మొదలైన నిలయాల్ని ధనుర్గ్రహమ్ అనే శిల్ప గజంతో అమర్చాలి.

ఒక దేవాంగుళము అనగా 13/8 లేక 11/8 ఆంగ్లేయాంగుళములు. దేవాంగుళమును ఆంగ్లేయ అంగుళమునకు మార్చవలయునన్న సంఖ్య(13/8) లేక 11/8. ఉదాహరణమునకు 12 దేవాంగుళములకు 12 x 13/8 (11/8) = 132 / 8 = 161/2 ఆంగ్లే యాంగుళములు. 24 దేవాంగుళములకు 24 x 11/8 = 33 ఆంగ్లేయాంగుళములు (2' – 9") అడుగులు.

శిల్పగజమును తయారుచేసే విధానము :

చందనము, దేవదారు, టేకు, తాటి, మర్రి, మామిడి మొదలగు చెట్ల నుండి తీసిన కర్రతో చేయుదురు. ఈ కర్ర ఒక మూరపొడవు 1 అంగుళము వెడల్పు, 1/2 అంగుళము మందము కల్గినదిగా తయారుచేయాలి. పైన చెప్పిన 8 రకములైన శిల్పగజముల పొడవు కలిగిన కర్రను గ్రహించి ఆ పొడవును 24 సమానభాగాలుగా చేసుకొని ఒక్కొక్క భాగమును ఒక్కొక్క అంగుళముగా గుర్తించాలి. ఆ అంగుళమును 8 సమభాగములు



మూరబద్దలో 1/4 భాగము

చేసి 1/8, 1/4, 1/2, 3/4, 1,2,3,4, ఈ విధంగా 24 అంగుళములు గుర్తించవలయును.

నాలుగు కిష్కుగజాల పొడవును దండమని, ఎనిమిది దండముల పొడవును రజ్జు (త్రాడు) అని అంటారు. ఈత్రాడు ఆధారముగా భూములు, రహదారులుపొడవునుకొలుచుటలో ఉపయోగిస్తారు.

గణితము :-

24 అంగుళములు = ఒక్క కిష్కు శిల్ప గజం

4 కిష్కుగజాలు = ఒక దండం

8 దండాలు (లేక) 32 కిష్కుగజాలు = ఒక రజ్జు (లేక) త్రాడు

32 x 2' - 9" = 88' - 0" అడుగులు

ప్రతిమలు కొలిచేటందులకు మూడు విధములైన అంగుళాలు ఉపయోగిస్తారు. అవి

1. మానాంగుళము 2. మాత్రాంగుళము
3. దేహలబ్ధాంగుళము

మానాంగుళము :-


పరమాణు క్రమంగా వృద్ధిచెందినది మానాంగుళము (8యవల విస్తారము కలది) ఇది ఒక నిర్ణీతమైన కొలత.

మాత్రాంగుళము :- యజమాని (కర్త), శిల్పి మొదలైన వారి కుడిచేతి నడిమివేలులోని మధ్య పర్వ ప్రమాణము. ఇది వ్యక్తిని బట్టి హెచ్చు తగ్గులుగా ఉంటుంది. ఈ అంగుళము ఆధారముగ ఆత్మార్థ ప్రతిమలు కొలుస్తారు.

దేహలబ్ధాంగుళము :

ఇది దేవతా ప్రతిమల శరీరం కొలతకు సంబంధించినది. ఈ అంగుళమును దేహాంగుళమని, బేరాంగుళము అనియు అందురు.

ఒక్కొక్క దేవతా ప్రతిమను నిర్దేశింపబడిన తాలమానముచే చేయుట ఆచారం. తాలము అంటే విగ్రహము యొక్క ముఖం కొలత. ప్రతిమ ముఖం కొలతను 12 సమభాగాలు చేస్తే అందు ఒక భాగము ఒక అంగుళము అవుతుంది. ఈ దేహాంగుళమును ఆదారాన్ని చేసుకొని పంచ బేరములైన కర్మార్చ, ఉత్సవార్చ, శయనార్చ, బల్యర్చ, స్నపనార్చల ఉన్నతములు నిర్ణయించడం జరుగుతుంది.



ఆయాదిగణన

వాస్తు శాస్త్రంలో ఆలయం, గృహం, శిల్పం, యంత్రాలనే భాగాలు అంతర్భాగాలుగా చెప్పబడింది. ఆలయ వాస్తులో వివిధ దేవాలయాల నిర్మాణాలు, గృహవాస్తులో గృహనిర్మాణరీతులు, శిల్పవాస్తులో ప్రతిమల తయారి, యంత్రవాస్తులో యంత్రభాగాలు ఇతరాలైన నిత్యజీవన అవసరాలకు ఉపయోగపడే వస్తువులను గూర్చిన వివరాలుంటాయి. ఈ ఆలయ, గృహ, శిల్ప, వస్తువుల తయారీకి ప్రత్యేక పద్ధతులుంటాయి. వాటికి పొడవు, వెడల్పులకు సంబంధించిన వివరాలు అవసరమవుతాయి. ఆ వివరాలన్నింటిని తెలుసుకొని ప్రకృతికి అనుకూలంగా శ్రేయస్సు కలిగే విధంగా నిర్మాణం చేయడం వల్ల జీవితం ఆనందదాయకమవుతుంది. శాస్త్ర ప్రకారం నిర్మాణాలు చేయడానికి ఆయాది గణితం చాలా అవసరం.

ఆయం అంటే ఆదాయం లేక లాభం అని అర్థం. ఆలయానికి గాని ఒక ప్రతిమకుగాని, గృహానికి గాని ఒక నిర్దిష్ట ప్రమాణాన్ని గ్రహించే ముందు దాన్ని తీసుకున్నందువల్ల వచ్చే ఆదాయం లేక శుభమానం ఏమిటో వివరించే లక్షణమే ఆయాదిలక్షణం. అనగా సుఖసంపదల కొరకు నిర్మాణ స్థలము యొక్క పొడవు, వెడల్పులనను సరించి పిండమును సాధించి ఆపిండము ప్రాతిపదిక ఆధారముగ మంచి ఫలితాలు సాధించడం.

ఆరు విషయాలను పరిశీలించుటను షడాయాది అని, పది విషయాలను పరిశీలించుటనుదశాయాది యని, పదహారు విషయాలను పరిశీలించుటను షోడశ ఆయాదియని అందరు శాస్త్ర పరిశీలకులు, షోడశ ఆయాదిని పూర్ణ ఆయాది అని చెప్తారు. షడాయాది అంటే ఆయం, వ్యయం, యోని, దినం, వారం, అంశం అను ఆరువిషయాలను పరిశీలించి తెలుసుకొనుట.

ఆయం అంటే రాబడి లేక మిగులు, ధనం

వ్యయం అంటే ఖర్చులేక తరుగు

యోని అంటే దిశ (8దిక్కులు)

దినం అంటే నక్షత్రం అశ్విని మొదలు రేవతి వరకు 27 నక్షత్రాలు

వారం అంటే, ఆది, సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర, శనివారములు

అంశం అంటే గుణం అని అర్థం

ఆయం

ఆయం 12 రకాలు

1. యోగం - అనుకోకుండా వచ్చేది
2. భోగం - అనుభవించేది
3. సంప్రాప్తి - కలసివచ్చేది
4. వీరం - శౌర్యం
5. ధాన్యం - తిండికి ఉపయోగపడేది
6. ధనం - డబ్బు
7. సుఖం - సుఖము
8. ధర్మం - ధర్మము
9. జ్ఞానం - తెలియజెప్పేది
10. యోగం - కలిసేది
11. సిద్ధి - కూడేది
12. అర్థం - డబ్బు

వ్యయం

ఖర్చును తెలియజెప్పేవి, ఇవి పది రకాలు అవి

1. భుక్తి - అనుభవించేది
2. ముక్తి - ఇల్లు
3. శుభం - మంచి
4. సమృద్ధి - ఎక్కువ
5. సంపత్తు - రకరకాల సమృద్ధి
6. ధనం - ధనము
7. మేలు - ఎక్కువ చేయుట
8. నాశం - వినాశం
9. కలహం - పోట్లాట
10. స్నేహం - కట్టుబాటు

యోని

ఇది 8 రకాలుగా ఉంటుంది అవి దిక్కులు ననుసరించి ఉంటాయి. వీటిని గృహబంధం అనీ, గృహప్రాణాలని శాస్త్రకారులు అంటారు.

1. ధ్వజం - పతాకం (జెండా) తూర్పుదిక్కు - ఇంద్రుడు అధిదేవత
2. ధూమం (పొగ) - ఆగ్నేయం - అగ్నిదేవుడు అధిదేవత
3. సింహం (సింహము) - యముడు - దక్షిణ దిక్కుకు యముడు అధిదేవత
4. శ్వానం (కుక్క) - నైఋతి, నిఋతి అధిదేవత
5. వృషభం (ఎద్దు) - పడమర - వరుణుడు పశ్చిమాధిపతి
6. ఖరమ్ (గాడిద) - వాయవ్యం - వాయువు - వాయవ్యాధిపతి
7. గజం (ఏనుగు) - ఉత్తరము - కుబేరుడు - ఉత్తరదిగధిపతి
8. కాకం (కాకి) - ఈశాన్యం - ఈశ్వరుడు - ఈశాన్యాధిపతి

ధ్వజాయము ధనలాభాన్ని, ధూమ్రాయం సంతాపాన్ని, సింహాయం విశేషమైన భోగాలను, శ్వానాయం మహా పాపాన్ని, వృషభాయం ధన ధాన్యాభివృద్ధిని కలిగిస్తాయి. ఖరాయం, ద్రవ్య నాశనాన్ని, గజాయం మంగళ కార్యాల జయాన్ని, కాకాయం మరణాన్ని కలిగిస్తాయి.

దినం

అశ్విని మొదలు రేవతి వరకు గల 27 నక్షత్రాలు

నక్షత్ర ఫలము

ఆయాది సంఖ్యను 8చే గుణించి 27చే భాగించగా వచ్చిన శేషము నక్షత్రము

1. అశ్విని : సకలవిధములైన కార్యములు జయమగును
2. భరణి : నిర్మాణము పూర్తిచేయలేరు. కర్త మరణించును
3. కృత్తిక : అగ్నిభయము (దరిద్రం)
4. రోహిణి : జయాన్ని, సుఖసంతోషాలు కల్గించును
5. మృగశిర : శతృనాశమును, జయమును కల్గించును
6. ఆరుద్ర : సకల సంపదలు కల్గించును
7. పునర్వసు : పుత్ర భాగ్యము, సంపద కల్గించును
8. పుష్య : శాంతి, సౌఖ్యమును కల్గించును

9. ఆశ్లేష : మరణావస్థలు కల్గించును
10. మఖ : భూత ప్రేతముల నివాసమగును
11. పుబ్బ : చెడు ఫలితాలను కల్గించును
12. ఉత్తర : మిక్కిలి శ్రేష్ఠములు కల్గించును
13. హస్త : దినదినాభివృద్ధిని కల్గించును.
14. చిత్త : చెడు స్వభావము కల్గించును
15. స్వాతి : మిక్కిలి శుభాలు కల్గించును
16. విశాఖ : సంపద నశించును
17. అనూరాధ : సకల విధములైన సంపదలు కల్గించును
18. జ్యేష్ఠ : నష్టములు కల్గించును
19. మూల : ప్రేత, భూత నివాసములు, నష్టములు కల్గించును
20. పూర్వాషాఢ : కర్తమరణమును కల్గించును
21. ఉత్తరాషాఢ : ఆయుష్షు, ఆరోగ్యాన్ని కల్గించును
22. శ్రవణం : సౌఖ్యము, సుఖమును కల్గించును
23. ధనిష్ఠ : ప్రశాంతమైన జీవితాన్ని కల్గించును
24. శతభిషం : లక్ష్మీ కటాక్షము
25. పూర్వాభాద్ర: సంపదలు నశించును
26. ఉత్తరాభాద్ర : మిక్కిలిసంపద, ఆయువృద్ధిని కల్గించును
27. రేవతి : అన్ని కాలాలు మంచివే జరుగును

ఈ పైన చెప్పిన 27 నక్షత్రములందు అశ్విని, రోహిణి, ఆరుద్ర, పునర్వసు, ఉత్తర, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాడ, శతభిషం, ఉత్తరాభాద్ర ఈ 10 నక్షత్రములు ఉత్తమములు, శ్రవణం, రేవతి, మధ్యమములు మిగిలినవి అధమములుగా గుర్తించవలయును.

వారం : ఆదివారము నుండి శనివారము వరకు 7 వారములు

వారఫలం : ఆయాది సంఖ్యను 9 చే గుణించి 7చే భాగించగా వచ్చినశేషం వారం

1. ఆదివారము : క్రోధాన్ని కలిగించును మధ్యమము అయినను పిత్రార్జితసంపదను వృద్ధి చేయును
2. సోమవారము : లక్ష్మీ కటాక్షము
3. మంగళవారము: ధననష్టము, దుఃఖము కల్గించును
4. బుధవారము : మిక్కిలి ధననవృద్ధి కల్గించును
5. గురువారము : పుత్రభాగ్యము ధనసంపద కల్గించును
6. శుక్రవారము : నకల కార్యములు సిద్ధించును
7. శనివారము : చోరభయము, దుఃఖము కల్గించును.

అంశం : అంశం అంటే గుణం, స్వభావం అనే విషయాన్ని చెబుతుంది. ఇవి 9 రకములు

1. తస్కర - దొంగ
2. భుక్తి - అనుభవించేది
3. శక్తి - శక్తి గలవాడు
4. ధన్యుడు - కీర్తిమంతుడు
5. నృప - రాజు

6. క్లీబ - నపుంసకుడు

7. నిర్భీతి - భయంలేనివాడు

8. దరిద్ర్యం - దరిద్రుడు

9. ప్రేష్యం - సేవనము

ఇందులో తస్కర, క్లీబ, దరిద్రం అనేవి మూడు మంచివికావు. మిగిలినవి మంచివి.

మానసూత్రం గ్రహించే విధానం -

నిర్మాణాలకు అవసరమైన పొడవు, వెడల్పులను బట్టి వైశాల్యం సాధిస్తే, దానిని క్షేత్రీ కృత పదం అంటారు. దానికే పదమని, పిండమని అందురు. ఒక్కొక్క నిర్మాణ విశేషానికి ఒక్కో విధంగా కొలతలు చూడాలని శాస్త్ర గ్రంథాలు తెలియ జేస్తున్నాయి. దేవాలయాలకు, గోడలతో చేర్చి పొడవు వెడల్పులు గ్రహించాలని, నివాస గృహములు, పశు శాలలు, విశ్రాంతి గృహం, పాకశాల, పాఠశాల, వైద్యశాల, వివాహశాల మొదలగు వాటికి గోడలతో సంబంధంలేకుండా పొడవు వెడల్పులను గ్రహించాలని, దిగుడు బావులు, చెఱువులు, భూగర్భ సంబంధాలైన నిర్మాణాలకు లోపలి లోతు కొలతలను గ్రహించి ఆయాది సాధనం చేయాలి.

ఆయాది గణిత విధానం :

కర్త నక్షత్రం, (గ్రామ) వాస్తునక్షత్రం, స్వామి నక్షత్రంలను కనుగొని మూడింటిలో క్షేత్రీకృత పదాన్ని (స్థలము పొడవును వెడల్పుచే గుణించగా వచ్చిన పదం) 8 చే హెచ్చించి 27 చే భాగించగా ఆ పదానికి తగిన నక్షత్రం వస్తుంది. దీన్ని ఆయాది నక్షత్రం అంటారు. పై చెప్పిన, కర్త, వాస్తు, స్వామి నక్షత్రాలు నుండి లెక్కించి ఆయాది నక్షత్రానికి తారాబలం చూడాలి. ఆయాది నక్షత్రం యజమానికి విపత్తారైతే విపత్తులనిస్తుంది. ప్రత్యక్తార ఐతే ప్రతికూల ఫలాన్నిస్తుంది. నైధనతార మృత్యుభయం కలిగిస్తుంది. ఆయాది నక్షత్రం. యజమాని నక్షత్రం ఒకటైతే దోషంగా పరిగణింపబడుతుంది. యజమాని నక్షత్రం ఆయాధి నక్షత్రానికి సంపత్, క్షేమ, సాధన, మిత్ర, తారలైతే శుభకరం. దీనిలో 23వ నక్షత్రమైన (ధనిష్ఠ) ప్రత్యక్తార ఎప్పటికి పనికిరాదు. ఇతర పత్యక్తారల దోషం స్వల్పం.

పై గణితం వలన తెలిసినదేమంటే నిర్మాణము గాని, ప్రతిమగాని చేయబోయే ముందు కర్తకు, గ్రామానికి, స్వామి ముగ్గురికి తారాబలం చక్కగా కుదిరిందన్న విషయం నిశ్చయంగా చూడవలయునని తెలుస్తుంది. ఇలాగే తక్కిన విషయాలైన ఆయం, వ్యయం, వారం, యోని, అంశం అనే ఐదింటిని గణితం వేసి చూడాలి.

ఆయాది గణన విధానం : క్షేత్రీ కృత పదాన్ని 8చే హెచ్చింది 12చే భాగించగా వచ్చిన శేషం ఆయం (లేక) లాభం అవుతుంది.

క్షేత్రీ కృత పదాన్ని 9 చే హెచ్చింది 10చే భాగించగా వచ్చిన శేషం వ్యయం

క్షేత్రీ కృత పదాన్ని 3చే హెచ్చింది. 8చే భాగించగా వచ్చిన శేషం యోని

క్షేత్రీ కృత పదాన్ని 9చే హెచ్చింది. 7చే భాగించగా వచ్చిన శేషం వారం

క్షేత్రీ కృత పదాన్ని 4చే హెచ్చింది 9చే భాగించగా వచ్చిన శేషం అంశం

క్షేత్రీ కృత పదాన్ని9 చే హెచ్చింది 120 చే భాగించగా ఆయుస్సు వస్తుంది.

పైన చెప్పిన ఆరు విషయాల్లో ముఖ్యంగా ధనం, ఋణం, యోని, నక్షత్రం, ఆయుర్దాయం అనే ఐదు విషయాలు శ్రేష్ఠముగా ఉండాలి. వీటిలో ఏది మంచిది కాకపోయిన పదం శ్రేష్ఠంకాదు. మొత్తము ఫలంలో ధనం సంఖ్య ఋణం సంఖ్య

కంటే అధికముగా ఉండడం శుభప్రదం. ఆయుర్దాయం 60 కంటే అధికమైనచో శుభప్రదం. తక్కువైతే అశుభం. ఈ విధంగా పరిశీలించి మంచి పదాన్ని మాత్రమే గ్రహించవలయును.

ఆయాది గణితంలో ఆరు విధములైన పొంతనములు మంచివి ఎన్నుకున్నప్పటికి యోగం అనే విశేషాన్ని కనుక్కోవడం చాలా ముఖ్యం. యోగం అనేది 4 విధాలు. అవి 1. వియోగం 2. మరణం 3. నాశనం. 4. అమృతం.

మొదటి మూడు యోగాలు మంచివి కావు. నాల్గవదైన అమృత యోగం చాలా మంచిది.

యోగం కనుగొనే విధానం :

అశ్విని నుండి రేవతి వరకు ఉన్న నక్షత్రాలు 27. వీటిలో ఎప్పుడు అశ్విని నక్షత్రం మొదటి నక్షత్రంగా గుర్తిస్తాము. కాని ఈ యోగ ఫలితం గణించేటప్పుడు విశాఖ నక్షత్రంను మొదటి నక్షత్రంగా ఎంచుకొని విశాఖ మొదలు మూల నక్షత్రం వరకు నాలుగు నక్షత్రాలను ఒక్కొక్క గుంపుగా ఎంచితే మొత్తం 7 గుంపులు వస్తాయి. వాటిని వరుసగా మొదటి గుంపు ఆదివారము, రెండవ గుంపు సోమవారము అని చెబుతూ ఏడవది శనివారము అని జ్యోతిష మార్గములో గణిస్తారు. పైన చెప్పబడిన విషయాన్ని నాలుగు యోగాలతో కలిపి చూపించడం కద్దు. ప్రతి వారానికి ఏయే నక్షత్రం ఏయే యోగానిస్తుందో ఈ క్రింది పట్టిక సులభముగా చూపిస్తుంది.

అమృత యోగం ఉత్తమం :

ఆయాది గణితంలో వారాల్లో బుధవారం ఉత్తమమైనది. ఇప్పుడు బుధవారం తీసుకుంటే ఆనాడు రేవతి నక్షత్రం వస్తే వియోగం అవుతుంది. తర్వాత అశ్విని వస్తే మరణం. భరణివస్తే నాశం, కృత్తిక వస్తే అమృత యోగం అవుతుంది. ఇవిగాక మిగిలిన నక్షత్రాలు సిద్ధయోగము అవుతుంది. సిద్ధయోగం స్వీకరించవచ్చు. ఆయాది శోధనవల్ల మంచి కొలతలు, మంచి ఫలితాలు సాధించవచ్చు. గర్భ గృహం, ద్వారం, మండపం, గోపురం, ప్రాకారం, స్తంభం ధ్వజస్థానం మొదలైన నిర్మాణాల న్నింటిని ఈ గణితం ప్రకారం పొంతనము చేసిచూసి మంచి క్షేత్రీ కృత పదాలు కనుగొని నిర్మాణములు చేయవలయును.

ఆయాదిగణిత విధానము :

గర్భగృహము యొక్క మానసూత్రమునకు ఒక ప్రమాణము తీసుకొని దానికి సరిపడిన ఆయాది విధానం ఎలా గణించాలో చూద్దాము.

1. ఆలయనిర్మాణము చేయు కర్త జన్మ నక్షత్రము

వారం	వియోగం	మరణం	నాశం	అమృతం	మిగిలిన నక్షత్రాలు సిద్ధయోగం
ఆదివారం	విశాఖ	అనూరాధ	జ్యేష్ఠ	మూల	
సోమవారం	పూర్వాషాడ	ఉత్తరాషాడ	అభిజిత్	శ్రవణం	
మంగళవారం	ధనిష్ఠ	శతభిషం	పూర్వాభాద్ర	ఉత్తరాభాద్ర	
బుధవారం	రేవతి	అశ్విని	భరణి	కృత్తిక	
గురువారం	రోహిణి	మృగశిర	ఆరుద్ర	పునర్వసు	
శుక్రవారం	పుష్యమి	ఆశ్లేష	మఖ	పుబ్బ	
శనివారం	ఉత్తర	హస్త	చిత్త	స్వాతి	

పుటాలమ్మ — హస్త
కాశిరెడ్డి నాయన — మృగశిర
పోలేరమ్మ / రాఘవేంద్రస్వామి — చిత్త
వీరబ్రహ్మేంద్రస్వామి — రోహిణి

2. గ్రామ నక్షత్రము దీన్నే వాస్తు నక్షత్రమని అంటారు

3. స్వామి నక్షత్రము ఏదేవుని విగ్రహానికి ఆలయము నిర్మిస్తామో ఆదేవుని జన్మనక్షత్రం

పై మూడింటిలో మొదటిదైన కర్తయొక్క జన్మ నక్షత్రము అన్నప్పుడు యజమాని నామనక్షత్రాన్నే తీసుకోవాలి. ఒక్కొక్క గ్రామం, నగరం, పట్టణము ఏదో ఒక చెప్ప బడ్డసమయాన, చెప్పబడ్డ నక్షత్రంలో ఉంటే దాన్నే గ్రహించాలి. లేకుంటే గ్రామము పేరులో మొదటి అక్షరాన్ని తీసుకోవాలి.

ఏయే మూర్తికి ఏయే నక్షత్రమో మనకు ఋషులు అందించిన విషయాలు శిల్పాగమ గ్రంథాలలో చూడవచ్చు. అలా కొన్నింటికి లేని యెడల ఆదేవుని పేరులో మొదటి అక్షరంబట్టి నామ నక్షత్రం తెలుసుకొని దానితోనే గణితం చేయాలి.

శివలింగ నక్షత్రాలు :

స్వయంభూలింగానికి	ఆరుద్రానక్షత్రం
దైవీకలింగానికి	పుష్యమీనక్షత్రం
ఆర్ష లింగానికి	స్వాతి నక్షత్రం
అసురలింగానికి	ఉత్తరానక్షత్రం
మానుష లింగానికి	అనూరాధనక్షత్రము

దేవతల జన్మనక్షత్రాలు :

గణపతి	శతభిషం
సుబ్రహ్మణ్య / షణ్ముఖ	కృత్తిక
స్కంద – మురుగ	విశాఖ
శివుడు	ఆరుద్ర
బ్రహ్మ	రోహిణి
కృష్ణుడు	రోహిణి
విష్ణువు	శ్రవణం
రాముడు	పునర్వసు
శని	భరణి
భగవతి / పార్వతి	పూర్వాషాఢ
కాళి	కృత్తిక
దుర్గ / సరస్వతి	స్వాతి
లక్ష్మీ	ఉత్తర
భూదేవి	విశాఖ
చండేశ్వరుడు	స్వాతి
క్షేత్రపాలకుడు	మృగశిర
చంద్రుడు	రోహిణి
ఆదిత్యుడు	మఖ
వీరభద్రుడు	భరణి
శాస్తా	ఉత్తర
గరుడ / హనుమంతుడు	స్వాతి
వామన	శ్రవణం
మత్స్యావతారం	రేవతి
కూర్మావతారం	కృత్తిక
వరాహావతారం	మూల
నరసింహావతారం	స్వాతి
పరశురామావతారం	మృగశిర
శ్రీధర	మూల
జ్ఞాని	హస్త
బలరామ	ఆరుద్ర
కల్కి	ఉత్తర

కర్త నక్షత్రము, వాస్తునక్షత్రం, స్వామినక్షత్రం, అనే ఈ మూడు కలిపి, ఈ మూడింటిలో ఆలయానికి తగిన ప్రమాణానికి తగిన పొంతనతో యుండే కొలతను గ్రహించాలి.

షోడశ అయాది పొంతనములు

అయాది సంఖ్య	అంగ్లేయ అడుగులు అం॥	కిష్కుశిల్ప గజమునకు సమానమైన అడుగులు అంగుళములు	అయాది నక్షత్రము	ఆదాయము	వ్యయము	యోని	వారము	అంశము	వంశము	తిథి	రాశి	వయస్సు	భూతము	గుణము	సూత్రము	నేత్రము	గణము	యోగము	ఆయము
17	1' - 11 3/8"	46' - 9"	అశ్విని	4	3	3	6	5	1	3	8	59	2	2	1	2	1	సిద్ధ	ధ్వజాయము
21	2' - 4 7/8"	57' - 9"	అరుద్ర	12	9	7	7	3	1	9	12	67	1	3	1	2	2	సి	వృషభాయము
27	3' - 1 1/8"	74' - 3"	రేవతి	12	3	1	5	9	3	3	12	29	2	3	3	2	1	సి	సింహాయము
55	6' - 3 5/8"	151' - 3"	పుబ్బ	8	5	5	5	4	3	15	4	85	5	1	1	2	1	అ	గజాయము
127	14' - 6 5/8"	349' - 3"	అనూరాధ	8	3	5	2	4	3	3	4	29	2	1	2	2	1	సి	గజాయము
129	14' - 9 3/8"	354' - 9"	అరుద్ర	12	1	3	6	3	1	6	12	83	4	3	3	2	2	సి	ధ్వజాయము
217	24' - 10 3/8"	596' - 9"	పుబ్బ	8	3	3	7	4	1	3	4	59	2	1	4	2	1	సి	ధ్వజాయము
239	27' - 4 5/8"	657' - 3"	శ్రవణం	4	1	5	2	2	3	26	8	53	2	1	3	2	1	అ	గజాయము
253	28' - 11 7/8"	695' - 9"	ఉత్తరాభాద్ర	8	7	7	2	4	1	12	4	31	3	1	4	2	2	సి	వృషభాయము
307	35' - 2 1/8"	844' - 3"	ఉత్తరాభాద్ర	8	3	1	5	4	3	28	4	89	1	2	4	2	2	సి	సింహాయము
347	39' - 9 1/8"	954' - 3"	శ్రవణం	4	3	1	1	2	3	8	8	69	1	2	4	2	1	అ	సింహాయము
351	40' - 2 5/8"	965' - 3"	రేవతి	12	9	5	2	9	3	9	12	77	1	3	4	2	1	సి	గజాయము
405	46' - 4 7/8"	1113' - 9"	రేవతి	12	5	7	5	9	1	30	12	35	5	1	5	2	1	సి	వృషభాయము
433	49' - 7 3/8"	1190' - 9"	పుబ్బ	8	7	3	5	4	1	12	4	91	3	1	3	2	1	అ	ధ్వజాయము
505	57' - 10 3/8"	1388' - 9"	అనూరాధ	8	5	3	2	4	1	15	4	35	5	1	4	2	1	సి	ధ్వజాయము
617	70' - 8 3/8"	1696' - 9"	శ్రవణం	4	3	3	2	2	1	3	8	59	2	2	2	2	1	అ	ధ్వజాయము
685	78' - 5 7/8"	1883' - 9"	ఉత్తరాభాద్ర	8	5	7	5	4	1	15	4	95	5	1	2	2	2	సి	వృషభాయము
729	83' - 6 3/8"	2004' - 9"	రేవతి	12	1	3	2	9	1	6	12	83	4	3	1	2	1	సి	ధ్వజాయము
779	89' - 3 1/8"	2142' - 3"	శ్రవణం	4	1	1	4	1	2	26	8	33	2	1	3	2	1	సి	సింహాయము
783	89' - 8 5/8"	2153' - 3"	రేవతి	12	7	5	5	9	3	12	12	41	4	2	1	2	దే	సి	గజాయము
787	90' - 2 1/8"	2164' - 3"	మృగశిర	8	3	1	6	7	3	3	4	49	2	1	3	2	1	సి	సింహాయము

ఆయాది సంఖ్య	ఆంగ్లేయ అడుగులు అంగుళములు	కిష్కుశిల్ప గజమునకు సమానమైన అడుగులు అంగుళములు	ఆయాది నక్షత్రము	ఆదాయము	వ్యయము	యోని	వారము	అంశము	వంశము	తిథి	రాశి	వయస్సు	భూతము	గుణము	సూత్రము	నేత్రము	గణము	యోగము	ఆయము
883	101^1-2 1/8	2428^1-3^{11}	అనూరాధ	8	7	1	2	4	3	12	4	41	3	1	1	2	1	సి	సింహాయము
885	101-4 7/8	2433^1-9^{11}	ఆరుద్ర	12	5	7	6	3	1	15	12	95	5	3	2	2	2	సి	వృషభాయము
1009	115-7 3/8	2774-9^{11}	ఉత్తరాభాద్ర	8	1	3	2	4	1	6	4	43	4	1	3	2	2	సి	ధ్వజాయము
1107	126-10 1/8	3044-3^{11}	రేవతి	12	3	1	2	9	3	3	12	89	2	3	3	2	1	సి	సింహాయము
1157	132-6 7/8	3181^1-9^{11}	శ్రవణం	4	3	7	4	2	1	3	8	39	2	2	2	2	1	సి	వృషభాయము
1161	133^1-0 3/8	3192^1-9^{11}	రేవతి	12	9	3	5	9	1	9	12	47	1	3	4	2	1	సి	ధ్వజాయము
1259	144^1-3 1/8	3642^1-3^{11}	అశ్విని	4	1	1	5	5	3	6	8	93	4	2	3	2	1	అ	సింహాయము
1387	158^1-11 1/8	3814^1-3^{11}	ఉత్తరాభాద్ర	8	3	1	2	4	3	28	4	49	1	2	4	2	2	సి	సింహాయము
1479	169^1-5 5/8	4067^1-3^{11}	ఆరుద్ర	12	1	5	4	3	3	6	12	33	4	3	3	2	2	సి	గజాయము
1485	170^1-1 7/8	4083^1-9^{11}	రేవతి	12	5	7	2	9	1	30	12	95	5	3	1	2	1	సి	వృషభాయము
1543	176^1-95/8^{11}	4243-3^{11}	మృగశిర	8	7	5	6	7	3	12	4	61	3	1	2	2	1	సి	గజాయము
1549	117^1-5 7/8	4259^1-9^{11}	ఉత్తరాభాద్ర	8	1	7	4	4	1	16	4	23	2	1	3	2	2	సి	వృషభాయము
1637	187^1-6 7/8	4501^1-9	అశ్విని	4	3	7	5	5	1	8	11	99	1	1	4	2	2	అ	వృషభాయము
1639	187^1-9 5/8	4507^1-3^{11}	అనూరాధ	8	1	5	2	4	3	16	4	53	2	2	3	2	1	సి	గజాయము
1765	202^1-2 7/8	4853^1-9	ఉత్తరాభాద్ర	8	5	7	2	4	1	15	4	55	5	1	2	2	2	సి	వృషభాయము
1857	212^1-93/8	5106-9^{11}	ఆరుద్ర	12	3	3	4	3	1	18	12	39	1	2	4	2	2	సి	ధ్వజాయము
1907	218^1-6 1/8	5244^1-3^{11}	అశ్విని	4	3	1	6	5	3	8	4	89	1	1	4	2	1	సి	సింహాయము
1917	219-7 7/8	5271^1-9^{11}	రేవతి	12	3	7	5	9	1	3	12	59	2	3	3	2	1	సి	వృషభాయము
1927	220^1-9 5/8	5299^1-3	ఉత్తరాభాద్ర	8	3	5	4	4	3	28	4	29	1	2	4	2	2	సి	గజాయము
2017	231^1-1 3/8	5546^1-9	అనూరాధ	8	3	3	2	4	1	3	4	59	2	1	2	2	1	సి	ధ్వజాయము

వాస్తు పురుషుని గమనమంతా సూర్యగమనం మీద ఆధారపడి ఉంది. 'ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్' అనే నానుడిని అనుసరించి ఆరోగ్యం సూర్యుని వల్ల వస్తుంది అని అర్థం. అతీంద్రియ జ్ఞాన సంపన్నులైన మన మహర్షులు సూర్యుని యొక్క గమనం వలన భూమిపై ఏ విధంగా సూర్యశక్తి నిక్షిప్తమౌతుందో గ్రహించి వాస్తు పురుషుని రూపంలో మనకు అందించారు. అటువంటి వాస్తుపురుషుడు భూమిపై నిర్మించే గృహాలకు ముఖద్వారాన్ని అనుసరించి (అనగా దిశలననుసరించి ఉండే అయస్కాంత శక్తులను) ఆయా శక్తులను ప్రసాదిస్తూ ఉంటాడు. కాబట్టి గృహంలో ఉండే వాళ్ళు సుఖ శాంతులతో ఉండాలంటే ఈ వాస్తు పురుష పరిజ్ఞానాన్ని బాగుగా అవగతం చేసుకొని గృహ నిర్మాణం చేస్తే సుఖాన్ని శాంతి పొందుతారు.

వాస్తుపదాలు

వేదాంగాలలో ఒకటైన జ్యోతిశ్శాస్త్రాంతర్భాగమే వాస్తుశాస్త్రం. జ్యోతిషానికి వాస్తువునకు ప్రతిపత్తి ఆధునిక కాలంలో ఎక్కువైంది. మానవుడు సుఖసంపదలతో, ఆయురారోగ్యాలతో చిరకాలం ఆనందించడానికి అతని నివాసం వాస్తు శాస్త్రంలో చెప్పబడ్డ శుభలక్షణాలతో నిర్మించబడాలి. శాస్త్రవిరుద్ధ నిర్మాణాలలో నివసించేవారు. ఇబ్బందులు పడుతుంటారు. అందువల్ల దోష నవరణలు చేసి గృహాన్ని నిర్మించుకోవడం శ్రేయస్కరం. గృహనిర్మాణ శాస్త్రంగా వాస్తు శాస్త్రం ప్రసిద్ధి పొందింది. ఈ శాస్త్రాన్ని ప్రాచీనులైన విశ్వకర్మ, మయుడు, త్వష్ట, కశ్యపుడు, భరద్వాజుడు, భృగువు, మానసారుడు, అగస్త్యుడు మొదలైన వారు లోకకళ్యాణమే పరమావధిగా భావించి సూత్రాలను రూపొందించి భావితరాలవారికి అందజేసినారు.

నిర్మాణమునకు ముందు స్థలాన్ని వివిధ భాగాలుగా విభజించే పద్ధతిని పదవిభజన, పదవిన్యాసం అందురు. మయమత శిల్పశాస్త్రము నందు 32 వాస్తు పదములు చెప్పబడినాయి.

1. సకలం, 2. పేచకం,
3. పీఠం, 4. మహాపీఠం,
5. ఉపపీఠం, 6. ఉగ్రపీఠం,
7. స్థండిలం, 8. మండూకం,
9. పరమశాయికం, 10. ఆసనం,
11. స్థానీయం, 12. దేశీయం,
13. ఉభయచండితం, 14. భద్రమహాసనం,
15. పద్మగర్భం, 16. త్రియుతం,
17. వ్రతభోగం, 18. కర్ణాష్టకం,
19. గణితపాదం, 20. సూర్యవిశాలం,
21. సుసంహితం, 22. సుప్రతీకాంతం,
23. విశాలం, 24. విప్రగర్భం,
25. విశ్వేశం, 26. విపులభోగం,
27. విప్రతీకాంతం, 28. విశాలాక్షం,
29. విప్రభక్తిం 30. విశ్వేశసారం,
31. ఈశ్వరకాంతం, 32. ఇంద్రకాంతం

గ్రామ, నగర, పుర, పట్టణ, గృహ, భవన, ప్రాసాదాదినిర్మాణ విశేషాలను బట్టి ఆయానిర్మాణాల నిమిత్తం స్వీకరించబడ్డ భూమి చతురస్రంగా కాని, దీర్ఘచతురస్రంగాగాని, వృత్తంగా కాని, త్రికోణంగా కాని, అష్టాశ్రమంగా కాని ఏవిధంగా ఉన్నప్పటికీ దానిని సమాన భాగాలుగా విడదీసే పద్ధతిని పదం అంటారు.

నిర్మాణాలకు స్వీకరించబడ్డ భూమి మొత్తానికి సకలమనిపేరు. భూమికి ఈశాన్యం నుండి ఆగ్నేయం వరకు మొదటి సూత్రాన్ని, ఆగ్నేయం

నుండి నైరుతికి రెండవ సూత్రాన్ని, నైరుతి నుండి వాయవ్య దిక్కుకు మూడవసూత్రాన్ని వాయవ్య దిక్కు నుండి ఈశాన్య దిక్కువరకు నాల్గవ సూత్రాన్ని కట్టాలి. ఈ విధంగా సూత్రాల మధ్యనున్న భూమి 'సకలం'. స్థలాన్ని నాలుగు సమభాగాలుగా చేస్తే ఏర్పడేది 'పేచకం'. స్థలాన్ని (3x3=9) తొమ్మిది సమానభాగాలు చేస్తే 'పీఠం'. పదహారు సమభాగాలు చేస్త మహాపీఠం.

25 సమభాగాలు చేస్తే ఉపపీఠం

36 సమభాగాలు చేస్తే ఉగ్రపీఠం

49 సమభాగాలు చేస్తే స్థండిలం

64 సమభాగాలు చేస్తే మండూకం (చతుషష్ఠిపదం)

81 సమభాగాలు చేస్తే పరమశాయి (ఏకాశీతిపదం)

100 సమభాగాలు చేస్తే ఆసనం (శతపదవాస్తు)

121 సమభాగాలు చేస్తే స్థానీయం

144 సమభాగాలు చేస్తే దేశీయం

169 సమభాగాలు చేస్తే ఉభయచండితం

196 సమభాగాలు భద్రమహాసనం

225 సమభాగాలు చేస్తే పద్మగర్భం

256 సమభాగాలు చేస్తే త్రియుతం

289 సమభాగాలు చేస్తే వృత్తభోగం

324 సమభాగాలు చేస్తే కరాష్టకం

361 సమభాగాలు చేస్తే గణికపాదం

400 సమభాగాలు చేస్తే సూర్యవిశాలం

441 సమభాగాలు చేస్తే సుసంహితం

484 సమభాగాలు చేస్తే సుప్రతీకాంతం

529 సమభాగాలు చేస్తే విశాలం

576 సమభాగాలు చేస్తే విప్రగర్భం

625 సమభాగాలు చేస్తే విశ్వేశం

676 సమభాగాలు చేస్తే విపులభోగం

729 సమభాగాలు చేస్తే విప్రతీకాంతం

784 సమభాగాలు చేస్తే విశాలాక్షం

841 సమభాగాలు చేస్తే విప్రభక్తికం

900 సమభాగాలు చేస్తే విశ్వేశసారం

961 సమభాగాలు చేస్తే ఈశ్వరకాంతం

1024 సమభాగాలు చేస్తే ఇంద్రకాంతం

వాస్తు పదాన్ని ఉపయోగించే ప్రదేశాలు :

మొదటిదైన ఏకపదవాస్తువు (సకలం) యతీశ్వరుల గృహాలు, ఆసనాలు, భోజన పాత్రలు, అగ్ని కార్యానికి చెందిన చతురస్రవేది నిర్మాణాలు, పితృదేవగణాది యజ్ఞాలు, గరుపూజన పీఠములకు ఉపయోగించాలి. బ్రహ్మ ఈపదంలో సర్వదేవతా స్వరూపుడుగా నివసిస్తాడు. చతుష్పదమైన (పేచిక) వాస్తువును వివాహం, యాత్రాదులలో గ్రహించబడే దీక్షల విషయంలో గ్రహించాలి. నవపదం (పీఠం) వనప్రవేశనాదికార్యాల్లోను, షోడశపదం (మహాపీఠ) మండపనిర్మాణాలకు, దైవసంబంధాలైన దీక్షా కార్యాలకు గ్రహించాలి.

షట్త్రింశత్పథమైన 32 (ఉగ్రపీఠం) వాస్తువును శుభకర్మలందు గ్రహించాలి ఏకోన పంచాశత్పదమైన (స్థండిలం) వాస్తువును సమస్త జీర్ణోద్ధారణ విషయము లందు, చతుష్పష్టి పదమైన (మండూక) వాస్తువును గ్రామ, నగర, రాజనగర, నిర్మాణా లందు, రాజగృహనిర్మాణాదులందు గ్రహించాలి. ఏకాశీతి పద వాస్తువును సమస్త నివాస గృహాలకు సాధారణ జనవాసాలకు గ్రహించాలి. శతపదమగు (ఆసన) వాస్తువును మండపముల కోసం గ్రహించాలి. నూట తొంబదియారు పదవిభాగం గల (భద్రమహాసన) వాస్తువును వాపి, కూప, తటాకాది నిర్మాణాలకు గ్రహించాలి. వాస్తు పదాలన్నింటిలోను ఏకాశీతి పదము, శతపదము, చతుష్పష్టి పదము అనేవి ముఖ్యముగా పరిగణించ బడుతున్నాయి.

ఏకాశీతి 81 పదవాస్తు :

నిర్మాణానికి తీసుకున్న స్థలాన్ని చతురస్రంగా చేసి తర్వాత 81 సమాన విభాగాలుగా విడదీయాలి. మధ్యలోని 9 భాగాలు 'బ్రహ్మ' స్థానం అనబడతాయి. బ్రహ్మ స్థానానికి తూర్పున గల 6 పదాలు ఆర్యము అంటారు. ఆగ్నేయకర్ణము నందు సవిత, సావిత్రి అనే 2 దేవతలకు రెండు పదాలుంటాయి. బ్రహ్మ స్థానానికి దక్షిణం వైపు ఆరు పదాలు 'వివస్వాను' భాగం, నైఋతి కర్ణంలో జయ, ఇంద్ర అనే దేవతలకు రెండుపదాలుంటాయి. బ్రహ్మస్థానానికి పశ్చిమంలో 6 పదాలు మిత్రభాగం వాయవ్య భాగంలో యక్ష్మ, రుద్ర అనే దేవతలకు 2 పదాలుండాలి. బ్రహ్మ స్థానానికి ఉత్తరాన ఆరు పదాలు పృధ్వీ ధర భాగం. ఈశాన్య కర్ణంలో ఆపః ఆపవత్సలనే ఇద్దరు దేవతలకు రెండు పదాలు గ్రహించాలి. ఇవన్నీ అంతర్భాగాలు. బహిర్భాగ దేవతల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఈ దేవతా స్థితి ఈశాన్య దిక్కుతో ప్రదక్షిణ క్రమంగా ఉత్తరపు దిక్కుతో సమాప్తం అవుతుంది. అటువంటి దేవతలు ఒక్కొ దిక్కుకు 8 మంది చొప్పున 4 దిక్కులలో మొత్తం 32 దేవతలు అవుతారు. వీరు ఒక్కో పదంలో ఒక్కొక్కరు ఉంటారు. వాని వరుస ఈ క్రింది విధంగా ఉంటుంది.

1. ఈశ, 2. పర్జన్య, 3. జయంత, 4. ఇంద్ర, 5. రవి, 6. సత్య, 7. భృశ, 8. సభ, 9. అగ్ని, 10. పూష, 11. వితథ, 12. గృహక్షత, 13. యమ, 14. గంధర్వ, 15. భృంగరాజ, 16. మృగ, 17. పితృగణ, 18. దౌవారిక, 19. సుగ్రీవ, 20. పుష్పదంత, 21. జలేశ్వర, 22. అసుర, 23. శోష, 24. పాపయక్ష్మ, 25. రోగ, 26. నాగ, 27. ముఖ్య, 28. భల్లాట, 29. సోమ, 30. చరక, 31. అదితి, 32. దితి

వా ఉ ఈ

రోగ	నాగ	ముఖ్య	భల్లాట	సోమ	చరక.	అదితి	దితి	ఈశాన
పాప యక్ష	రాజ యక్ష్మ		పృథ్వీధర				ఆపః	పర్జన్య
శోష		రుద్ర				ఆప వత్స		జయంత
అసుర	మిత్ర		బ్రహ్మ			అర్యమ		ఇంద్ర
వరుణ								రవి
పుష్ప దంత								సత్య
సుగ్రీవ		జయ	వివస్వాన్			సావిత్రి		భృశ
దౌవారిక	ఇంద్ర						సవిత	నభ
పితృ గణ.	మృగ	భృంగ రాజ	గంధర్వ	యమ	గృహ క్షత	వితథ	పూష	అనిల

ప (left) — తూ (right)

నై ద ఆ

చతురస్రంగా స్థలం ఉన్నప్పుడు ఆభాగం చతురశ్రైకాశీతి పదవాస్తు అని, దీర్ఘ చతురస్రంగా ఉన్నప్పుడు దీర్ఘ చతురశ్రైకాశీతి పదవాస్తు అని వ్యవహరింపబడుతుంది.

శతపదవాస్తువు :

నిర్మాణానికి స్వీకరించబడిన భూమిని చతురస్రమముగాచేసి 10x10= (100) భాగాలుగా విభజించాలి. దీని మధ్య భాగంలో 16 భాగాలు బ్రహ్మాధికారంలో ఉంటాయి. తూర్పున ఆర్యమునకు 8 భాగాలు, దక్షిణమున సూర్యునికి 8 పదాలు, పశ్చిమంలో మిత్రునికి 8 భాగాలు, ఉత్తరములో పృథ్వీధరునికి 8 భాగాలు, పదభోగమవుతాయి. సవిత్రాది దేవతలు ఏకాశీతి పదవాస్తువులో లాగే అధికారం కలిగిన వారవుతారు. అగ్ని, అంతరిక్ష, వాయు, మృగ, పితృగణ, రోగ, అదితులనే వారు 11/2, పదం చొప్పున ఆక్రమించి వుంటారు. పర్జన్యుడు మొదలైన దేవతలు ఒక్కొక్కరు ఒక్కోక్క భాగాన్ని ఆక్రమించి ఉంటారు. శతపదవాస్తువులో

బ్రహ్మకు 16 భాగాలు

ఆర్యముడు, సూర్యుడు, మిత్రుడు, పృధ్వీధరుడు 32 భా॥

ఈశాన, ఆకాశ, అనిల, మృగ, పితృ,
పాపయక్ష్మ, రోగ, దితి – ఎనమండుగుకి
(1కి 11/2 భాగముచొప్పున) 12 భా॥

ఆపః ఆపవత్స, సావిత్ర సవిత,
ఇంద్ర ఇంద్రజయ, రుద్రదాస, రుద్ర
– ఎనమండుగురకు
(1కి రెండు చొప్పున) 16 భా॥

పర్జన్యాది దేవతలకు 24 భా॥

చతుష్షష్టి పదవాస్తువు :

నిర్మాణానికి స్వీకరించిన స్థలం 64 సమభాగాలు చేస్తే అది చతుష్షష్టి పదం అవుతుంది. ఈ పదంలో దేవతాన్యాసం క్రింది విధంగా ఉంటుంది. బాహ్యావరణంలో 32 దేవతలు, అంతర్గత ద్వితీయావరణంలో నాలుగు కోణాలలో ఒక్కొక్క కోణంలో ఇద్దరు దేవతలు చొప్పున 8 దేవతలు, దిగ్భాగంలో నాలుగు దేవతలు, సర్వ మధ్య

తూ

శిఖి / దితి	దితి	పర్జన్య	జయన్త	ఇన్ద్ర	సూర్య	సత్య	భృశ	ఆకాశ	[illegible] / అనిల
దితి	ఆపః / ఆపః	ఆపః	అర్యమ	అర్యమ	అర్యమ	అర్యమ	సావిత్రి	సావిత్రి / సవిత	అనిల
అదితి	ఆపవత్స	ఆపః / ఆపః	అర్యమ	అర్యమ	అర్యమ	అర్యమ	సావిత్రి / సవిత	సవిత	పూష
భుజగ	పృథీ ధర	పృథీ ధర	బ్ర	హ్మ	బ్ర	హ్మ	సూర్య	సూర్య	వితథ
సోమ	॥	॥	॥	॥	॥	॥	॥	॥	గృహ క్షత
భల్లాట	॥	॥	॥	॥	॥	॥	॥	॥	యమ
ముఖ్య	పృథీ ధర	పృథీ ధర	బ్రహ్మ	బ్రహ్మ	బ్రహ్మ	బ్రహ్మ	సూ	ర్య	గంధ
నాగ	రుద్ర	రుద్ర / రుద్ర	మిత్ర	మిత్ర	మిత్ర	మిత్ర	ఇంద్ర / జయ	ఇంద్ర	భృంగ రాజ
రోగ	రుద్ర / రుద్ర	రుద్ర దాస	మిత్ర	మిత్ర	మిత్ర	మిత్ర	జయ	ఇంద్ర / జయ	మృగ
రోగ [illegible] / యక్ష్మ	పాప యక్ష్మ	శోష	అసుర	వరుణ	పుష్ప దంత	సుగ్రీవ	దౌవా రిక	పితృ	పితృ / [illegible]

ఉ   ద

ప

భాగంలో నాలుగు పదాలు బ్రహ్మపద భోగం కలిగిన వారవుతారు. ఈ వాస్తువులో బ్రహ్మకు 4 పదాలు, ఆర్యమునకు 3 పదాలు, వివస్వానుకు 3 పదాలు, మిత్రునికి 3 పదాలు, పృథ్వీధరునకు 3 పదాలు ఉంటాయి, అంతః కోణంలో నాలుగు విదిక్కులలోను సావిత్ర 1/2 పదం, సవిత 1/2 పదం, 1 పదం ఆగ్నేయం, ఇంద్రపదం 1/2, ఇంద్రజయ పదం 1/2. 1 పదం నైఋతి యందు, రుద్ర 1/2, పదం రుద్రజయ 1/2, 1 పదం వాయవ్యమునందు అపః 1/2, పదం ఆపవత్స 1/2 పదం మొత్తము 1 పదం ఈశాన్యమున ఉంటాయి. బాహ్యవరణంలో ఈశాన్యమునుండి నాలుగు కోణాలలో అదితి 1/2, పదం, ఈశ 1/2 పదం మొత్తం 1 పదం, ఈశాన్యం అగ్ని 1/2, పదం, అంతరిక్ష 1/2 పదం 1 పదం ఆగ్నేయం మృగ 1/2 పదం, పితృగణ 1/2 పదం నైరుతిలో, రోగ 1/2 పదం, పవన 1/2 పదం వాయువ్యములో ఈ విధంగా బాహ్య కోణంలో 28 పదాలలో 32 దేవతలు వరుసగా ఉంటారు.

పదవిన్యాసము ఆధారంగా ద్వార నిర్ణయం :

సర్వ విధములైన ఆలయాలకు, ప్రాకారాలకు, మండపాలకు నలువైపుల ప్రధాన ద్వారములు (సింహద్వారం) కల్పించవలయును, చిన్న ద్వారములను దాని ఉపయోగాన్ని బట్టి అమర్చవచ్చు, ప్రధాన దిక్కులందు అమర్చు ద్వారమును సింహద్వారమని, ప్రక్కలందు అమర్చు ద్వారములకు ఉపద్వారములని శిల్ప శాస్త్రములందు చెప్పబడింది. ఆలయాలందు అంతఃరాలము మధ్యలో ద్వారము చేయచ్చు పాకశాల మొదలగు

ఈ చరకి | తూ శరస్కంధ | విదారి

ఈశ / అదితి	పర్జన్య	జయన్త	మహేశ	ఆదిత్య	సత్య	భృశ	అంతరిక్ష / అగ్ని
అదితి	అపవత్స / అపః					సావిత్ర / సవిత	పూష
అర్గళ		పృ	అ	ర్య	మా		వితథ
సోమ		థ్వీ	బ్రహ్మ		వి		గృహక్షత
భల్లాట		ధర			వ		యమ
ముఖ్య		మి	త్ర		స్వాన్		గంధ
నాగ	రుద్ర / రుద్రజయ					ఇంద్ర / ఇంద్రజయ	భృంగరాజ
పవన / రోగ	శోష	అసుర	వరుణ	పుష్పదంత	సుగ్రీవ	దౌవారిక	మృగ / పితృ

ఉ పిలిపించక | అ ర్యమ ద | పు త న

వా పాపరాక్షసి | జృంభక ప | నై

వాటికి గదిమధ్య భాగములోనే ద్వారము కల్పించాలి. నాల్గువైపుల మూయబడిన ఆలయములకు ఈశాన్య భాగములో ద్వారమును కల్పించవచ్చు. ఉదా॥ తమిళనాడులోని శ్రీరంగం ప్రక్కన తిరువానైక్కావల్ జంబుకేశ్వర స్వామి ఆలయం మొదటి ప్రాకారములో చేసి యుండుట చూడవచ్చు. మయమత శిల్పశాస్త్రం ప్రకారం 32 దేవతా పదాలలో మహేంద్ర, గృహక్షత, పుష్పదంత, భల్లాట అనే నాలుగు పదాలలో మాత్రమే ప్రధాన ద్వారం శ్రేష్టమని మిగిలిన పదాలన్నింటిలో ప్రధాన ద్వారం పెట్టడం దోషమని, అంతద్వారం కూడా పై పదాలలో మాత్రమే పెట్టాలని చెప్పబడింది.

